# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 21 | జూన్ | 2024 | పేజీలు : 10


## నులి పురుగు నివారణ మాత్రలు వేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

ఖిలా వరంగల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేసిన కలెక్టర్



2 లో

# బల్దియా బడ్జెట్ 650.12 కోట్లు

### బడ్జెట్‌ను ఆమోదించిన కౌన్సిల్

### బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసన
### మేయర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు

హనుమకొండ, సూర్య ప్రతినిధి జూన్ 19 మేజర్ న్యూస్: బల్దియా బడ్జెట్ 650. 12 కోట్లతో కౌన్సిల్ సమా వేశం ఆమోదించింది. గురువా రం వరంగల్ మహా నగర పాలక సంస్థకు సం బంధించిన 2024-2025 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన పాలక వర్గం ఆమోదించింది. సమావేశంలో 1/3 కోరం హాజరు కావడంతో బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభించారు. బల్దియా అకౌంట్స్ అధికారి సరిత బడ్జెట్ అంచనాలను వెల్లడించారు. 650 కోట్ల 12 లక్షల అంచనాలతో రూపొందించిన బడ్జెట్ కు మెజారిటి సభ్యులు చేతులెత్తి అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఆమోదించింది. ఇందులో 237 కోట్ల 2 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.410 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి

మిగతా 2లో..











మాట్లాడుతూ ముఖ్యమంత్రి , మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి రేవంత్ రెడ్డి

## సమన్వయంతో పనిచేసి వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ప్రణాళిక బద్ధంగా వరదల బారి నుండి ప్రజలను రక్షించాలి

పునరావాస కేంద్రాలు సిద్ధం చేసుకోవాలి

శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి వారిని పునరావాస కేంద్రాల తరలించాలి

అనుమతి లేని జలపాతాలకు పర్యాటకులు వెళ్తే కేసులు నమోదు

8 లో



## ఆరోగ్యం పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



2 లో

# బల్దియా బడ్జెట్ 650.12 కోట్లు




మొదటి పేజీ తరువాయి..

దిశా నిర్దేశనంలో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల సహకారంతో గ్రేటర్ వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. అందరి సహకారంతో రానున్న రోజుల్లో వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి బడ్జెట్ దిక్సూచి అని, ప్రజలపై భారం లేకుండా పాలకవర్గ బడ్జెట్ ను ప్రవేశ పెట్టామన్నారు. వరంగల్ మహానగర పాలకవర్గం కొలువుదీరిన తర్వాత మూడవ సారి బడ్జెట్ ప్రవేశ పెడుతున్నామని, నగర ప్రజల పై ఎలాంటి పన్నుల భారం లేకుండా ఈ ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరం అంచనాలు-వ్యయాలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. బల్దియా బడ్జెట్ లో వాస్తవాలకు దగ్గరగా ఉండేందుకు కొన్ని సవరణలు చేశామని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ డివిజన్ల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు.

## ముఖ్యమంత్రి, మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఏ. రేవంత్ రెడ్డి సారథ్యంలో

వరంగల్ నగర అభివృద్ధికి దీర్ఘ కాలికమైన ప్రణాళికలు రచించడం జరుగుతుందని అన్నారు. బల్దియా స్వంత ఆదాయం ద్వారా వచ్చే 237 కోట్ల 2 లక్షల రూపాయలలో 80 కోట్ల రూపాయలు సిబ్బంది జీత బత్యాలు, 25 కోట్ల 80 లక్షల రూపాయలు పారిశుద్ధ్య నిర్వహణకు, 18 కోట్ల 45 లక్షల రూపాయలు విద్యుత్ చెల్లింపులకు, 23 కోట్ల 70 లక్షల రూపాయలు గ్రీన్ బడ్జెట్ కు, 25 కోట్ల 75 లక్షల రూపాయలు ఇంజనీరింగ్ విభాగానికి, 18 కోట్ల 50 లక్షల రూపాయలు సాధారణ నిర్వహణకు, 1 కోటి 20లక్షల రూపాయలు టౌన్ ప్లానింగ్ కోసం, కోటి 50 లక్షల రూపాయలు డిజాస్టర్ రెస్పాన్స్ కొరకు కేటాయించడం జరిగిందని అన్నారు. విలీన గ్రామాలలో, బలహీనవర్గాలు నివసించే ప్రాంతాలలోని మురికి వాడల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 14 కోట్ల 4 లక్షలు , అలాగే ప్రజా సౌకర్యాల



కల్పన, పార్కుల అభివృద్ధి, జంతువధ శాలలు, వీధి వ్యాపారులు వెండింగ్ జోన్లు, ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు రూ. 5 కోట్ల 20 లక్షలు, వార్డుల వారిగా అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను రూ. 22 కోట్ల 88 లక్షల రూపాయాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. వరంగల్ నగరం ముంపు నివారణ చర్యల్లో భాగంగా కాలువలు నిర్మాణం చేపట్టుటకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి టీయుఫ్ఐడిసి క్రింద నగరానికి 250 కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల వరంగల్ నగర ప్రజల పక్షాన , మన పాలకవర్గం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన జిల్లాకు చెందిన రాష్ట్ర అటవీశాఖ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ , వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య , వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు , పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి , స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గార్లకు ఈ కౌన్సిల్ సమావేశం ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు .వరంగల్ మహా నగర పాలక సమగ్ర అభివృద్ధికి 2024-25 బడ్జెట్ ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులు మంత్రి కొండా సురేఖ , వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య , వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు , పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి , స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరిల సహకారంతో సాదిద్దామని కోరారు.ఈ సందర్భం గా ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యం గా ఉందని, బడ్జెట్ కేటాయింపులపై వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు , పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లు, పలువురు కార్పొరేటర్ లు హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్షన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే, హన్మకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిప్యూటీ మేయర్ రిజ్వాన శమిమ్, మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# నులి పురుగు నివారణ మాత్రలు వేసుకోవాలి

వరంగల్ టౌన్, జూన్ 20, మేజర్ న్యూస్: పిల్లల పొట్టలో నులి పురుగులు చేరితే రక్తహీనత పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, వీరేచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వీటి నివారణగా వైద్యుల సూచన మేరకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి అన్నారు. నులి పురుగు దినోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ అధ్యక్షతన గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2 నుండి 19 ఏళ్లలోపు పిల్లలు మాత్రలు వేసుకోవాలని సూచించారు. వీటితో ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. సెలవులో ఉన్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి మాత్రలు అందజేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో 1,90, 718 మంది ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరికీ డి వామింగ్ గోలీలు ఇవ్వడానికి జిల్లాలో ప్రతి అంగన్వాడి స్కూల్స్ ,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ లలో పంపిణీ చేయడానికి ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు , వైద్య ఆరోగ్యశాఖలోని సూపర్వైజర్ కేడర్ సిబ్బంది ద్వారా ఇస్తున్నట్లు తెలిపారు . జిల్లా ఈ మాత్రలు తీసుకున్న ఎలాంటి ప్రమాదాలు ఉండదని ఏమైనా సమస్యలు ఏర్పడితే ప్రతి ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి, ఆర్ బి ఎస్ కే మొబైల్ హెల్త్ టీమ్స్ సిద్ధంగా ఉన్నారని అన్నారు. డిప్యూటీ డిఎంహెచ్వోలు ప్రోగ్రాం అధికారులు డివిజన్ల వారీగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. విద్య, సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ఆల్బెండజోల్ మాత్రలు తమ పిల్లలకు ఇప్పించి పిల్లలకు నులిపురుగుల వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నేడు మాత్రలు వేసుకొని పిల్లలు ఈనెల 27 తేదీన వేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి




,స్థానిక కార్పొరేటర్ భైరవైన ఉమాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మండల పరశురాములు ,జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ హైమావతి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ నరేష్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చెట్టును తొలగించి రాకపోకలు పునరుద్ధరణ

## సమస్య పై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

తాడ్వాయి జూన్ 20మేజర్ న్యూస్ సూర్య: తాడ్వాయి గ్రామ సమీపంలో జాతీయ రహదారికి అడ్డంగా చెట్టు పడిపోవడంతో ప్రయాణికులు వాహనదా





రులు ఇబ్బందులు పడుతున్నా నేపద్యంలో ఏటూరు నాగారం నుంచి ములుగు వెళ్తున్నా జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ సంఘటన స్థలం వద్దకు చేరుకొని వెంటనే ఫైర్ సిబ్బంది, స్థానిక పోలీస్ అధికారులతో ఫోన్ సంభాషించి చెట్టును జెసిబి,డోజర్ల సహాయంతో తొలగించేలా చర్యలు తీసుకొని రాకపోకలు ప్రారంభించారు. ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెంలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



కన్నాయిగూడెం, జూన్ 20(మేజర్ న్యూస్ సూర్య ): జాతీయ నులిపురుగుల దినోత్సవంను కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్వహించారు. కన్నాయిగూడెం మండలంలోని గూర్రేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ జనగాం సమ్మక్క హాజరయ్యారు. పాఠశాలలో ఉన్న 78మంది విద్యార్థులకు నట్టల మందులు (ఆల్మెండజల్ )టాబ్లెట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ అభినవ్ మాట్లాడుతూ 19సంవత్సరాల లోపు వయస్సు గల విద్యార్థిని విద్యార్థులకు గురువారం రోజున పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన విద్యార్థులకు 27వ తారీకున పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నులిపురుగుల నివారణతో రక్తహీనత పోషణ మెరుగుపడుతుందని,మెరుగైన మానసిక అభివృద్ధి, మెరుగైన శరీరక అభివృద్ధి, మెరుగైన అభ్యాసం మరియు చురుకుదనం ఉంటుందని పేర్కొన్నారు. గోర్లు శుభ్రంగా, చిన్నగా ఉంచుకోవడం, ఎల్లప్పుడు పరిశుభ్రమైన కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. తినే ఆహారపదార్థాలపై మూతలు ఉంచాలని, పండ్లు మరియు కూరగాయలను శుభ్రమైన నీటితో కడిగిన తరువాతని తినాలన్నారు. బహిరంగ మల విసర్జన చేయకుండా మరుగుదొడ్లు వాడాలన్నారు. వచ్చే వర్షాకాలం నేపథ్యంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇజిట ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది,ఏఎన్ఎం మరియు ఆశాలు పాల్గొన్నారు.



## బ్లాక్‌లో పత్తి విత్తనాలా దందా

### పట్టించుకోని అధికారులు



చిట్యాల, జూన్ 20 మేజర్ న్యూస్: చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల్లో పత్తి గింజల దంద మూడు పూలు ఆరు కారుగా కొనసాగుతోందని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రైతులు అడిగిన కంపెనీ గింజలు లేవు అని చెప్పేసి బ్లాక్ లో గుట్టు చప్పుడు కాకుండా యూఎస్ కం పెనీ సెవెన్ జీరో సిక్స్ సెవెన్ పత్తి గింజలను మూడు మండ లాలలో రైతులకు అధిక రేట్లకు అమ్ముతున్నారు. ఒక ప్యాకెట్ బ్లాక్ లో పదిహేను వందల నుండి రెండు వేల వరకు అమ్ముతూ విపరీతంగా మోసం చేస్తున్నారని చెప్పారు. బ్లాక్ లో అదికరేట్లకు అమ్ముతూ దంద జరుగుతున్న వ్యవసాయ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తూ వాళ్ళ జోలికి మాత్రం పోవడం లేదన్నారు. ఒక పక్క ప్రభుత్వం రైతులను మోసం చేస్తే షాప్ యజమానులపై పిడి యాక్ట్ పెడతానని చెప్తున్నా షాప్ యజమానులు మాత్రం ఏమాత్రం భయపడకుండా వాళ్ల దందాన్ని ఇష్ట మొచ్చిన రీతిగా ఇష్టం వచ్చిన రేట్లు అమ్ముతూ జోరుగా కొన సహా మీ . జిల్లా ఉన్నత అధికారులను వ్యవసాయ అధికారుల పైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## అంగన్వాడీ ఆధ్వర్యంలో బడిబాట



కాటారం, జూన్ 20, మేజర్ సూర్య న్యూస్; కాటారం మండలం దామరకుంట గ్రామ అంగన్వాడీ కేంద్ర ఆధ్వర్యంలో గురువారం అంగన్ వాడి బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ మూడు సంవత్సరాల ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రం చేర్చడం వలన విద్యతో పాటు ఆటపాటలతో పోషక ఆహారం అందించడం జరుగుతుందని, మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు ప్రీ స్కూల్ కార్యక్రమం నిర్వహిస్తున్న తెలిపారు. గ్రామాల్లోని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు బడిబాట కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. జాతీయ నులి పురుగు ల నివారణ దినోత్సవ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గంగాధర్, ఏఎన్ఎం పద్మ, అంగన్వాడి టీచర్లు త్రివేణి, కౌసల్య, ఆశాలు సంధ్యారాణి, వసంత, శైలజ, కరోబార్ దామోదర్ పటేల్, యూత్ నాయకులు ఎనగంటి తిరుపతి రెడ్డి, రమేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలలో పర్యటించిన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్



మహబూబాబాద్, టౌన్, జూన్ 20, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలోని రెండు రోజుల పర్యటలో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తన చాంబర్ లో మొక్కను అందజేసి ఆహ్వానించారు. అంతకుముందు రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్. పూలబొకే అందజేసి స్వాగతం పలికారు.

## పోగొట్టుకున్న మొబైల్స్ బాధితులకు అప్పగింత



ఏటూరునాగారం. జూన్ 20 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన ఎల్ రాము. తండ్రి రాంబాబు.. డిగ్రీ కాలేజీ వద్ద. తన ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది. కన్నాయి గూడెం మండలం కంతనపల్లి గ్రామానికి చెందిన ఎన్ నాగేష్ తండ్రి బాబు.. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని వరప్రసాద్ హాస్పిటల్ వద్ద తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది.పైన పేర్కొన్న బాధితులు తేదీ 16/ 5 /2024 రోజున తమ మొబైల్ ఫోన్లు పోవడం జరిగిందని ఫిర్యాదు చేయడం జరిగింది.. ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ హెచ్ ఓ ఎస్ కే. తాజుద్దీన్. పోగొట్టుకున్న బాధితులకు మొబైల్ ఫోన్లను రికవరీ చేసుకొని అప్పగించడం జరిగింది. ఎవరైనా తమ మొబైల్ లను ఎక్కడైనా మర్చిపోయిన. పోగొట్టుకున్న. ఎవరైనా దొంగలించిన తమ మొబైల్ ఐఎంఐ నెంబర్. తో తమకు ఫిర్యాదు చేయాలన్నారుఈ కార్యక్రమంలో. పోర్టల్ కానిస్టేబుల్ హరీష్ పాల్గొన్నారు.

## ఎంపీ బలరాం నాయక్‌ని కలిసిన తూళ్ళ ప్రణయ్



నెల్లికుదురు జూన్ 20 మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంటు ఎన్నికల లోఎంపీ అభ్యర్థిగా నిలిచిగెలుపు కైవసం చేసుకున్నపోరిక బలరాం నాయక్ నిహైదరాబాదులో నిబంజారా హిల్స్ తన స్వగృహంలో గురువారం నెల్లికుదురుమండల కాంగ్రెస్ నాయకులు టి పి సి సి ఎస్ సి సెల్ జాయింట్ కన్వీనర్ తుళ్ల ప్రణయ్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి వరిపెల్లి పూర్ణ చందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం వారు చెప్పిన మండల అభివృద్ధి పై పలు సమస్యలపైసానుకూలంగా స్పందించి,సమస్యల పరిష్కారానికికృషి చేస్తానని మరోసారి ఇచ్చినట్లు తెలిపారు.వారి వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు వేణు, క్రాంతి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులకు మేయర్ అడ్డంకి




## ప్రజా పాలనను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

## రాజముద్ర నుండి కాకతీయ కళాతోరణం తొలగిస్తే సహించం

## 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్

గీసుగొండ జూన్ 20 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గత ఆరు నెలలుగా ప్రజాపాలన గాలికొదిలేసి కాంగ్రెస్ నేతలతో కలసి ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ ఆరోపించారు. వరంగల్ జి.డబ్ల్యూ.ఎం.సిలో ఏర్పాటు చేసిన బడ్జెట్ సమావేశాల్లో బి.ఆర్.ఎస్ కార్పొరేటర్లు మేయర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ బి.ఆర్.ఎస్ 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ మాట్లాడుతూ డివిజన్లలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయకుండా మేయర్ అడ్డుపడుతున్నారని ఆరోపించారు.గత 6నెలలుగా జనరల్ బాడీ మీటింగ్ కూడా పెట్టకుండా తప్పించుకుని తిరుగుతున్నారని, డివిజన్లలో త్రాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా తయారైందని,లికేజీలు చేయించడం లేదని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ చరిత్ర కనుమరుగయ్యేలా వ్యవహరిస్తుందని, తెలంగాణ రాజముద్ర నుండి కాకతీయ కళాతోరణం తొలగించడం మానుకోవాలని సూచించారు.వరంగల్ గడ్డ నుండి గెలిచిన ప్రజా ప్రతినిధులు ఆనిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మేయర్ పద్ధతి మార్చుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని, వెంటనే జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.



## మావోయిస్టులకు సహకరించొద్దు

### వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు



వెంకటాపురం నూగూరు జూన్ 20 సూర్య మేజర్ న్యూస్: మావోయిస్టులకు సహకరించొద్దని వెంకటాపురం ఎస్సై తిరుపతి రావు గ్రామస్తులకు సూచించారు. మండలంలోని తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కలిపాక గ్రామంలో గురువారం సిఆర్పిఎఫ్ పోలీసులతో కలిసికమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మావోయిస్టులు పరి సర ప్రాంతాల్లో సంచరిస్తే తమకు సమాచారమివ్వాలని సూచించారు ఇందులో భాగంగా రాబోయే వర్షాలకు వాగుల గోదావరి ఉధృతంగా పొంగిపొర్లే అవకాశం ఉందని గ్రామస్తులు వాగుల్లోకి చేపలు పట్టడానికి గాని, ఈతలకు వెళ్లకూడదని వివరించడం జరిగింది.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.బాలకృష్ణ



చెన్నారావుపేట జూన్ 20 (సూర్య మేజర్ న్యూస్): అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.బాలకృష్ణ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనుల పై మండల అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం లోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని మండల అధికారులకు తెలిపారు.పనులు పూర్తి అయిన పాఠశాలల్లో ఎంబి రికార్డ్ లను పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీటి వసతి, టాయిలెట్స్, తరగతి గదుల రిపేర్, కిచెన్ షెడ్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని తెలిపారు. అలాగే వర్క్ చేసిన వాటికి మాత్రమే బిల్లులు అందజేసి ఎంబి రికార్డ్స్ ను త్వరగా పూర్తి చేసి అందజేయాలని తెలిపారు.పనులు పూర్తి అయిన పాఠశాలలను మండల స్కూల్ ని ఆఫీసర్స్ పనులను, నాణ్యత ను పూర్తిగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.గోవిందరావు, మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ, మండల పరిషత్ సూపరింటెండెంట్ దయాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ, ఏఈ నరేష్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు రాధ, మంజుల, ఏఈఓలు స్మిత, వినయ్ ,రఘుపతి, ఎంఆర్సి సిబ్బంది అశోక్, స్వప్న, సీఆర్పీ లు సంపత్, బాలు, శిల్ప, స్వామి తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



కాటారం, జూన్ 20, మేజర్ సూర్య న్యూస్; కాటారం మండల కేంద్రంలోని గారె పల్లి లోని గొల్లవాడలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను మండల పరిషత్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో కాటారం గ్రామపంచాయతీకి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు నాయకులు వివరించారు. కాటారం గ్రామపంచాయతీకి సుమారుగా రెండు కోట్లకు పైగా నిధులను కేటాయించగా ఆ నిధుల ద్వారా సి సి రోడ్లు, డ్రైనేజీ, బోర్ వెల్స్, కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున నిధులు సమకూర్చిన ఘనత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శీను బాబులకే దక్కుతుందని తెలిపారు. గత పది సంవత్సరాల కాలం పాటు వెనుకబడిన కాటారం గ్రామ పంచాయతీకి అన్ని రకాల హంగులతో ఉత్తమ గ్రామపంచాయతీ చేసే దిశగా కార్యచరణ జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఓబిసి మండల అధ్యక్షులు కొట్టె ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, ఎంపిటిసి జాడి మహేశ్వరి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, పట్టణ అధ్యక్షులు పసుల మొగిలి, మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, పిఎసిఎస్ డైరెక్టర్ చీమల సత్యం, కొట్టె జనార్ధన్, జాడి రాజేష్, ఎండి బషీర్ ఖాన్, కొమురయ్య యాదవ్, గోనె మహేష్, బీసుల నరసయ్య, కొట్టె బాబు, అక్కల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలి

### వైద్య విద్య ప్రవేశ పరీక్షను రాష్ట్రాలకు అప్పగించాలి

### సీపీఐ మండల కార్యదర్శి గడ్డమీది శంకరయ్య




వేలేరు జూన్ 20 సూర్య న్యూస్: నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని, నీట్ పేపర్ లీకేజీ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలని సీపీఐ మండల కార్యదర్శి శంకరయ్య డిమాండ్ చేశారు. గురువారం వేలేరు మండల కేంద్రము లోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హెచ్ కోమి కి వినతి పత్రం సమర్పించి మాట్లాడుతూ మే 5వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్షను దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు రాశారని, జూన్ 4న విడుదలైన నీట్ ఫలితాలలో ఎన్నడూ లేని విధంగా 67 మందికి 720/720 మార్కులు వచ్చాయని, టాప్ స్కోర్ వచ్చిన 67 మందిలో 6గురు హర్యానా లోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడంతో పలు అనుమానాలు తలెత్తాయని అన్నారు. నీట్ పరీక్ష కు ఒక రోజు ముందే మే 4న పక్కా ప్లాన్ ప్రకారం పేపర్ లీక్ చేయడం, ఇందుకోసం బీహార్ కు చెందిన ముఠా 35 మంది విద్యార్థుల నుండి రూ. 30 లక్షల చొప్పున భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు తేలిందని తెలిపారు.నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, విద్యార్థుల జీవితాలతో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చెలగాటం ఆడాయని ఆరోపించారు. కేంద్రం అసమర్థత, అధికారుల అలసత్వం కారణంగా లక్షలాది మంది నీట్ పరీక్షను రాసిన విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు దీనిపై ప్రధాన మంత్రి మోడీ నోరు మెదపడం లేదని, ఇప్పటికైనా ఈ లీకేజీ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష లీకేజీకి బాధ్యత వహించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అలాగే వైద్య విద్య ప్రవేశ పరీక్షను రాష్ట్రాలకు అప్పగించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గడ్డమీది శంకరయ్య, ఏ ఐ టి యు సి జిల్లా కమిటీ సభ్యులుగా మేకల శంకరయ్య , సీపీఐ నాయకులు గొల్లెన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో టాబ్లెట్ల పంపిణీ

నెల్లికుదురు జూన్ 20 మేజర్ న్యూస్(సూర్య): పిల్లలపరిపూర్ణ ఆరోగ్యానికి ఆల్బెండజోల్ టాబ్లెట్లు తప్పనిసరి అని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి ఇరుగురాల వంశీకృష్ణఅన్నారు. గురువారంమండల కేంద్రంలోప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాలలు,కళాశాలలో అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ టాబ్లెట్లను సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గలపిల్లలకు ఎంపీడీవో బాలరాజుతో కలిసి డాక్టర్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ దాదాపుగాటాబ్లెట్లు వేయవలసిన పిల్లల సంఖ్య12163అందులోఈరోజు ఆల్బెండజోల్ టాబ్లెట్లు9974 పిల్లలకు వేసినట్లు తెలిపారు.మండలం మొత్తంలో 82%ఈ కార్యక్రమం జరిగిందని అన్నారు.పిల్లలకు ఆల్బెండజోల్ వేయడం వల్ల రక్తహీనత తగ్గిపోషణ మెరుగవుతుందని,మానసిక శారీరక అభివృద్ధి జరుగుతుందని అన్నారు.పిల్లల శరీరంలో నులిపురుగులను నిర్మూలించి,మెరుగైన ఆరోగ్యం కొరకుప్రతి



ఒక్కరుసహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎంపీటీసీ వెన్నాకుల వాణి,ఎంపీ ఓ పార్థసారథి,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శికొచ్చర్లవెంకటేశ్వర్లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



కాటారం ,జూన్ 20 , మేజర్ సూర్య న్యూస్:తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా కాటారం గ్రామపంచాయతీ ఇప్పలగూడెంకు చెందిన దుర్గం దేవపాలకు రెండు లక్షల 50 వేల ఎల్ ఓ సీనీ మంజూరుచేయించారు. మంథని నియోజకవర్గం కాటారం గ్రామపంచాయతీలోని ఇప్పలగూడెంకు చెందిన దుర్గం దేవపాల న్యూరో సర్జరీకి సంబంధించిన వ్యాధితో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతుంది. ఆపరేషన్ కు సరిపోయే ఆర్థిక స్థోమత తమ వద్ద లేకపోవడంతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి కుటుంబ సభ్యులు తీసుకుపోయారు. వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తూ 2లక్షల 50 వేల ఎల్ఓసిని మంజూరు చేయించారు. గురువారం ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందజేశారు.

## వ్యక్తి గత పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలి

### ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్ కుమార్



చెన్నారావుపేట జూన్ 20 (సూర్య మేజర్ న్యూస్): ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత పాటించడం వలన అనారోగ్యాల బారిన పడకుండా కాపాడుకోవచ్చని ఏఏఎం, ఎన్ యు హెచ్ ఎం ప్రాజెక్టు అధికారి డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులి పురుగుల వలన పిల్లలకు రక్తలేమి, ఆకలి లేకపోవటం, బరువు తగ్గడంతో పాటు ఎదుగుదల లోపిస్తుందని అన్నారు. పిల్లలకు ఈ గోళీలు మింగించడం వలన ఇలాంటి సమస్యలను అధిగమించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోవిందరావు, వైద్యాధికారిని సరోజ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## లవ్వాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా గుండు శివకుమార్

తాడ్వాయి జూన్20మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని లవ్వల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా గుండు శివ శంకర్ నియమితులయ్యారు. ఆయన స్టేషన్ ఘనపూర్ మండలంలోని ఇప్పగూడ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా పనిచేశారు.బదిలీలో భాగంగా గురువారం గుండు శివ శంకర్ గోవింద రావు పేట్ సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని లవ్వాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా బదిలీ పై వచ్చి ములుగు ఐ పి ఓ కార్యాలయం లో మెయిల్ ఓవర్ సీర్ అశోక్ చేతుల మీదుగా చార్జి తీసుకొని లవ్వాల బ్రాంచ్ పోస్టర్ మాస్టర్ గా నియమితులయ్యారు.అయనను సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ

### జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యు



నెల్లికుదురు జూన్ 20 మేజర్ న్యూస్(సూర్య): ఎరువుల నాణ్యత పై మండలంలోని ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించి నట్లు జిల్లా వ్యవసాయ అధికారి కే.అభిమన్యు తెలిపారు. గురువారం మండలం లోనిగ్రోమోర్,లక్ష్మి ఫర్టిలైజర్స్,శ్రీరామ ఫర్టిలైజర్స్,శ్రీరామ ఫర్టిలైజర్స్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంతోపాటుగా మేచరాజుపల్లిలో ఎరువుల దుకాణంలో యూరియా డిఏపిలవిలువలను మండల వ్యవసాయ అధికారినెలకుర్తి రవీందర్ రెడ్డి తో పాటు కలిసిజిల్లా వ్యవసాయ అధికారిఅభిమన్యు తనిఖీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూడీలర్లు ఎరువులను ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని,నాణ్యమైన వాటిని మాత్రమేఅమ్మాలని లేనియెడల ఎరువుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామనితెలిపారు.

## నులి పురుగుల నిర్మూలన మన బాధ్యత

### వైద్యురాలు వజ్జ అనూష



ఏటూరు నాగారం జూన్ 20 మేజర్ న్యూస్ సూర్య: నులి పురుగుల నివారణకు అందరూ సహకరించాలని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ వైద్యురాలు వజ్జ అనుష తెలిపారు. నులిపురుగుల నివారణలో భాగంగా గురువారం వైద్యురాలు మండల కేంద్రంలోని తీగలవాయి ఒకటి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులను పరీక్షించారు. అందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వేయించారు. చిన్నారులు మట్టి తినడం వల్ల నులిపురుగులు తయారవుతాయన్నారు .వీటి వల్ల రక్తహీనత ఏర్పడడం, కాళ్లు చేతులు సన్నబడడం, పొట్ట ఉబ్బడం ఇలా సమస్యలు ఏర్పడతాయని ఆమె తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శుద్ధ వహించి నులిపురుగుల మాత్రలను విధిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఇరుస వడ్ల సరోజ ఆశా కార్యకర్త వినోద ఆయా రోజా చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలన మాత్రలు వేసుకోవాలి

### ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

పరకాల రూరల్ జూన్ 20 మేజర్ న్యూస్: గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని అంగన్వాడీ సెంటర్ లు పాఠశాల లలో విధ్యార్థులకు మండల వైద్యాధికారి డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో నట్టల ట్యాబ్లెట్ లు వేసే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పరకాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విధ్యార్థులకు ట్యాబ్లెట్లు వేసి నులిపురుగుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ ట్యాబ్లెట్ వేసుకోవాలని ఒక వేళ ఈ రోజు వేసుకోకుంటే 27 వ తేదీన తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు.



## వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు



వెంకటాపురం నూగూరు జూన్ 20 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలోని గోదావరి వరద ముప్పు ప్రాంతాలైన కంకలవాగు, బల్లకట్టువాగు, కుక్కతోగువాగు, జిన్నెలవాగులను గురువారం మండల స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలత లేని న ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, ఎంపిఓ హనుమంత్ పరిశీలించారు. రానున్న వర్షాలు, వరదల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తచర్యలపై చర్చించారు. అనంతరం ఆలుబాక, సూర వీడు, కొత్త కాలనీ గ్రామాల్లోని పునరావాస కేంద్రాలను పరిశీలించారు. స్థానిక గ్రామస్థులకు గోదావరి వరదలపై అవగాహన కల్పించారు.



# ఎమ్మెల్యే దొంతిని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

## పూల బొకేలు అందించి శాలువాలతో ఘన సన్మానం



చెన్నారావుపేట జూన్ 20 (సూర్య మేజర్ న్యూస్): నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అమెరికాలో జరిగిన ఆట మహాసభలకు హాజరై, అనంతరం కెనెడాలో పండించే పలు రకాల పంటలను పరిశీలించి విదేశీ పర్యటనని విజయ వంతంగా పూర్తి చేసుకొని నేడు గురువారం స్వదేశానికి చేరుకున్న సందర్భంగా హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయంలో మండల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్, తప్పెట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధుసూదన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నాయకులు బొంత శ్రీను, కుండె కుమారస్వామి, జోరు వీరయ్య, తోట రాము, జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలన మనందరి బాధ్యత

## డాక్టర్ శ్రీకాంత్



వెంకటాపూర్(రామప్ప) జూన్ 20 మేజర్ న్యూస్ సూర్య : పిల్లల్లో నులిపురుగుల నివారించడం మనందరి బాధ్యతని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సిబ్బందితో కలిసి ఆల్బెండజల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడుపులో నులి పురుగులతో పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. వారి శారీరక, మానసిక ఎదుగులపై నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఈ నేపథ్యంలో నులి పురుగులను నిర్మూలించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని 1 నుంచి 19 సంవత్సరాలలోపు ఉండే చిన్నారులు, యువతకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నామన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, కళాశాలల్లో ఉండే విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేస్తామని తెలిపారు. గురువారం మాత్రలు తీసుకొని వారికి ఈనెల 27న మాప్అప్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి వైద్య సిబ్బంది అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సదానందం, పిహెచ్ఎన్ఓ శోభ, ఏఎన్ఎం కనకలక్ష్మి, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ



తొర్రూరు జూన్. 20. మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా తొర్రూరు మండలం హరిపిరాల హైస్కూల్ లో గురువారం వైద్య,ఆరోగ్యశాఖ,ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు ఆహారం, ఇతర పదార్థాలు తినే ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు వ్యక్తిగత పరిశుభ్రతను,పాటించాలని, స్వచ్ఛమైన నీరు, వేడిఆహార,పదార్థాలను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని, సూచించారు. పరిసరాలలో ,పరిశుభ్రముగా ఉంచాలని, తెలిపారు.ఈ,కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం రవి, సుధాకరా చారి, చంద్ర ప్రకాష్, మధుకర్, రాజేశ్వర్, కుమార్, శంకర్, సంపత్, నారాయణ, సంపత్ కుమార్, మహేందర్, రవీందర్, శ్రీనివాసులు, రాజు, రవి, సతీష్, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా పరిషత్ సీఈవో



చెన్నారావుపేట జూన్ 20 (సూర్య మేజర్ న్యూస్): మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో, ఇన్చార్జి జిల్లా పంచాయతీ అధికారి రామ్ రెడ్డి సందర్శిం చారు. గురువారం ఆయన ఆకస్మికంగా కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రతిరోజూ విధులకు హాజరవుతు న్నారా..లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపిడిఓ గోవిందరావు, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ దయాకర్, తదితరులు పాల్గొన్నారు.



# కనీస నిబంధనలు పాటించని తాడిచెర్ల, కొయ్యూర్ పెట్రోలు బంకులు

## నిరుపయోగంగా గాలి నింపే యంత్రాలు

## నిబంధనలు అడిగితే దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం?

## కన్నెత్తి చూడని అధికారులు

మల్హర్, జూన్ 20 మేజర్ న్యూస్ సూర్య: మల్హర్ రావు మండలంలో పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు నిబంధనల మేరకు అందించాల్సిన సేవలను నిర్వాహకులు గాలికి వది లేస్తున్నారు. నిబంధనల ప్రకారం కల్పించాల్సిన మౌలిక సదుపాయాల కు యజమానులు పంగనామాలు పెడుతున్నారు. పైగా వాటి విషయంపై వినియోగదారులు సిబ్బందిని అడిగితే దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు వాపోతున్నారు. పెట్రోల్బంకుల్లో డీజిల్, పెట్రోల్ విక్రయించడమే కాకుండా వినియోగదారులకు వాటిల్లో కల్పించాల్సిన కనీస మౌలిక సదుపాయాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ స్థానిక అధికారుల నిర్లక్ష్యం మూలంగా అవి ఎక్కడా అమలు కావడం లేదు. తనిఖీ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. వివరాల్లోకి వెళితే మల్హర్రావు మండలంలో మూడు పెట్రోల్ బంకులు , రెండు తాడిచెర్ల లో ఉండగా ఒకటి కొయ్యూరు లో ఉంది. ఇందులో పాటించాల్సిన నిబంధనలకు మాత్రం యజమానులు పంగ నామాలే పెడుతున్నారు. తాడిచర్ల హిందుస్తాన్ పెట్రోల్ బంక్ లో కనీసం నిలువ నీడలేదని పలువురు ఆరోపిస్తున్నా రు. ఈ పెట్రోల్ బంక్లో నిరుపయోగంగా గాలినింపే యంత్రం అలంకార ప్రాయంగా మారింది. ఇందులో సౌకర్యాలనిబంధనలకు ఈ బంకునిర్వాహకులుతిలోదకాలుఇస్తున్నారు. అందుబాటులో లేని టాయిలెట్స్, తాగునీటి ఏర్పాటు, ఫస్ట్ఎయిడ్, ఫిర్యాదు పెట్టెలు లేవు వాటి గురించిఅడిగితే ఇక యజమానాతోపాటుఅందులో ఉన్న సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వినియోగదారులకు చట్టబద్ధంగా అందించా ల్సిన సేవలను నిర్వాహకులు గాలికి వదిలి నిబంధనల ప్రకారం కల్పించాల్సిన మౌలిక సదుపాయాల కు తిలోదకాలు ఇస్తున్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని ఇలాంటి పెట్రోల్ బంకుల పై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# గీసుగొండలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

## ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి

## ఆరు నెలలకోసారి నట్టల నివరణ మందు వేసుకోవాలి

## గీసుగొండ మండల వైద్యాధికారి ఎం.అర్చన



గీసుగొండ, జూన్ 20(మేజర్ న్యూస్ సూర్య ): జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గీసుగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి అర్చన కొనాయమాకుల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజాల్ మాత్రలు వేశారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ఎం.అర్చన మాట్లాడుతూ మండలంలో 1సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలు 10840 ఉండగా 10512మంది పిల్లలకు ఆల్బెండజాల్ మాత్రలను వేశామని,ప్రభుత్వ కళాశాలలో, అంగన్వాడీ సెంటర్ లలో విద్యార్థులకు నట్టల నివారణ మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు.నట్టల నివారణ మందు వేసుకోవడం వల్ల కడుపులో ఉన్న నులిపురుగులు చనిపోతాయని,కడుపునొప్పి ఉండదని,రక్త హీనత సమస్యలు రావని తెలిపారు.పరిశుభ్రమైన కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, ఈగలు,దోమలు ఆహారపదార్థాలపై వాలకుండా మూతలు ఉంచాలని తెలిపారు.ప్రతి ఆరు నెలలకోసారి నట్టల నివారణ మందు వేసుకో వాలని సూచించారు. పండ్లు,కూరగాయలను శుభ్రమైన నీటితో కడిగిన తరువాత తినాలని అన్నారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ మధుసూదన్ రెడ్డి ,సూపర్వైజర్లు కిరణ్ కుమార్,స్వరూప,అన్ని ఉప కేంద్రాల డాక్టర్లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు,పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# వెంకటాపురం మండలంలో కలెక్టర్ దివాకర్ టీఎస్ పర్యటన

### వచ్చే మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### కంకలవాగు, బండ్ల వాగు, పాలెం ప్రాజెక్ట్ లను పరిశీలన

వెంకటాపురం నూగూరు జూన్ 20 సూర్య మేజర్ న్యూస్: వెంకటాపురం మండలలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ పర్యటించడం జరిగింది వచ్చే మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు గురువారం జిల్లా కలెక్టరేట్ వెంకటాపురం మండల కేంద్రం లోని కంకలవాగు, బండ్ల వాగు, పాలెం ప్రాజెక్ట్ లను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంకల వాగు, బండ్ల వాగు, పాలెం ప్రాజెక్ట్ పరిశీలించి వరద ప్రవాహ ఉధృతి నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను స్థానిక మండల అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరదల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వాగులు ఉప్పొంగి రహదారులపై రాకపోకలకు ఆటంకం ఏర్పడితే పడవలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీల వివరాలు ముందుగానే సేకరించి డెలివరి సమయానికి ఆస్పత్రులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని



అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉండే గ్రామస్తులను వెంటనే దగ్గర్లో ఉండే ఎత్తైన ప్రదేశాలకు తరలించాలని సూచించారు. వరదల సమయంలో ఎలాంటి ప్రాణనష్టం, జంతు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.గోదావరి నది వరద సమయం లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలకు దగ్గరగా ప్రవహించే వాగులను నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, స్థానికులు, వ్యాపారస్తులు వాగులను కలుషితం చేయకుండా చూడాలని మండల అధికారులు తరుచూ పర్యవేక్షణ చేయాలని గ్రామ పంచాయితీ సిబ్బందిచే



పరిశుద్ధ పనులు ప్రతి రోజు చేయించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల ప్రత్యేక అధికారిని స్వర్ణ లత లేనిన, తహసిల్దార్ వరప్రసాద్ , ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎం పి ఓ హనుమంతరావు, మిషన్ భగీరథ డి ఈ వెంకట సతీష్, ఏ ఈ శ్రీనివాస్ రావు , వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు. వచ్చే మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు గురువారం జిల్లా కలెక్టరేట్ వెంకటాపురం మండల కేంద్రం లోని కంకలవాగు, బండ్ల వాగు, పాలెం ప్రాజెక్ట్ లను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంకల వాగు, బండ్ల



వాగు, పాలెం ప్రాజెక్ట్ పరిశీలించి వరద ప్రవాహ ఉధృతి నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను స్థానిక మండల అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరదల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వాగులు ఉప్పొంగి రహదారులపై రాకపోకలకు ఆటంకం ఏర్పడితే పడవలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీల వివరాలు ముందుగానే సేకరించి డెలివరి సమయానికి ఆస్పత్రులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉండే గ్రామస్తులను వెంటనే దగ్గర్లో ఉండే ఎత్తైన ప్రదేశాలకు తరలించాలని సూచించారు. వరదల సమయంలో ఎలాంటి ప్రాణనష్టం, జంతు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. గోదావరి నది వరద సమయం లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలకు దగ్గరగా ప్రవహించే వాగులను నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, స్థానికులు, వ్యాపారస్తులు వాగులను కలుషితం చేయకుండా చూడాలని మండల అధికారులు తరుచూ పర్యవేక్షణ చేయాలని గ్రామ పంచాయితీ సిబ్బందిచే పరిశుద్ధ పనులు ప్రతి రోజు చేయించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల ప్రత్యేక అధికారిని స్వర్ణ లత లేనిన, తహసిల్దార్ వరప్రసాద్ , ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎం పి ఓ హనుమంతరావు, మిషన్ భగీరథ డి ఈ వెంకట సతీష్, ఏ ఈ శ్రీనివాస్ రావు , వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు

### ఏకశిలా పాఠశాల నందు గుండ కిషోర్ గురూజీ ఆధ్వర్యంలో

## ముందస్తు అంతర్జాతీయ యోగ దినోత్సవం



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య జూన్ (20): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం హైవే ప్రక్కన ఉన్న ఏకశిలా ఈ టెక్నో పాఠశాల నందు అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మనసు శరీరాన్ని ఏకం చేసి జ్ఞాపక శక్తిని సహనాన్ని ఏకాగ్రతతో పని వేగాన్ని పెంచేందుకు మంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనేందుకు ప్రతిరోజు యోగ చేయాలని తిరుపతిరెడ్డి అన్నారు ఏకశిలా పాఠశాల సహజ యోగ సాధికులు గుండు కిషోర్ గురూజీ పాఠశాల విద్యార్థులతో యోగ ముద్రలు యోగాన్యాసం ధ్యానం మొదలగు ప్రదర్శిస్తూ వాటి గురించి సులభ పద్ధతిలో వివరించారు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవి కిరణ్ మాట్లాడుతూ గతంలో తాను యోగ సాధకుడుగా ఉన్నానని అందువలనే తను ఆరోగ్యంగా శక్తివంతంగా ఉన్నానని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## మిషన్ భగీరథ నల్లాల కనెక్షన్ల సర్వేను వేగవంతం చేయాలి

### జిల్లా పరిషత్ సీఈవో, ఇన్చార్జి జిల్లా పంచాయతీ అధికారి రామ్ రెడ్డి

చెన్నారావుపేట జూన్ 20 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాలలో చేపడుతున్న మిషన్ భగీరథ నల్లాల కనెక్షన్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ సీఈవో, ఇన్చార్జి జిల్లా పంచాయతీ అధికారి రామ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని పాపయ్యపేట, లింగగిరి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది చేపడుతున్న మిషన్ భగీరథ నల్లాల కనెక్షన్ల సర్వేను పరిశీలించారు. నల్లాల కనెక్షన్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యంగా ఉండకూడదని గ్రామ ప్రజలకు పారదర్శకంగా తమ సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా నర్సంపేట ఇన్చార్జి డిఈ, చెన్నారావుపేట మండల ఏఈ మంగ్యా నాయక్, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, పంచాయతీ కార్యదర్శులు అశోక్ కుమార్, శ్యాం ప్రసాద్, స్వరాజ్యం, మాలతి, రంజిత్, రాజ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.48 వేలు అందించిన తోటి మిత్రులు



చెన్నారావుపేట జూన్ 20 (సూర్య మేజర్ న్యూస్): మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా తోటి మిత్రులు రూ. 48 వేలను అందించారు.వరంగల్ పోచమ్మ మైదాన్ కి చెందిన కందుల క్రాంతి ఇటీవల గుండె పోటుతో మరణించగా ఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ అనంత సాగర్ 2007 -11 బ్యాచ్ బిటెక్ మిత్రులు రూపాయలు 48 వేలను క్రాంతి తల్లి తండ్రులకి గురువారం అందించి క్రాంతి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి మిత్రులు ఉమాశంకర్, పులిశేరు రాజేందర్, చింపన నరేష్, రాజేష్, సంతోష్, రిజ్వాన్, రంజిత్, రాకేష్, సదానందం, గణేష్, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు ప్రాంత ప్రజల సలహా సూచనల కొరకు ఆర్.టి.సి.వారి డయల్,యువర్.ప్రోగ్రాం

తొర్రూరు.జూన్ 20.మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు ఆర్ .టి.సి.డిపో అభివృద్ధి ప్రయాణికుల కు మెరుగైన సేవల గురించి తొర్రూర్ ప్రాంత ప్రజల సలహాలు సూచనలు తెలుసుకొని వారి అభిప్రాయాల ను అమలు చేయుట కు 21 జూన్,శుక్రవారం11గంటల నుండి 12గంటల వరకు తొర్రూరు డిపో మేనేజర్. డయల్,యువర్, డి.యం.ప్రోగ్రాం ,ఏర్పాటు, చేసినారు. ప్రజలు డయల్ యువర్ ప్రోగ్రాం లో పాల్గొని తగు సలహా లు సూచన లు ఇవ్వగలరని డిపో మేనేజర్ పత్రికా ప్రకటన లో కోరారు .సూర్య పాఠకులు ప్రోగ్రాం లో పాల్గొన ,గలరు. సెల్.నంబర్,9959226053.

# సమన్వయంతో పనిచేసి వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి



### వరదల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 20 (మేజర్ న్యూస్: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్షాలు, వరదల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి.హెచ్. మహేందర్ జి, డిఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరం సాధారణ కంటే ఎక్కువ వర్షాలు కురవడం వల్ల వరదలు వల్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. జిల్లాలో ఎక్కువ వాగులు, గోదావరినది ఉందని ఎగువ కురిసిన వర్షాలకు ఉధృతం గా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండలాలలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తప్పులు లేకుండా తయారు చేయాలని అన్నారు. వరదలు సంభవిం చినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలా న్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ లు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయి లో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని, గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాక్య సభ్యులు, రేషన్ డీలర్లను, యువతను సమన్వయ పరుస్తూ ప్రణాళిక బద్ధంగా గ్రామాలలో వరద ఉధృతి కి కారణమయ్యే ప్రాంతాలు, గుర్తించాలని సూచిం చారు. గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడీల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని వరదలు వస్తే నీరు వెళ్ళడానికి అడ్డుపడి చెరువులు తెగిపోయే అవకాశం ఉంటుందని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపైకి నీరు చేరిన మార్గాలలోను, పొంగుతున్న వాగులు దాటకుండా



పటిష్ఠ నియంత్రణకు పోలీస్ సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. రహదారిపై రవాణా నియంత్రణకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి గ్రామంలో పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలని, పునరావాస కేంద్రాలలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని వరదలు సంభవించినప్పుడు ట్రాక్టర్లు, జేసిబిల సేవలను వినియోగించాలని ఆన్నారు. వరదల సమయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు, ఆత్యావసవర చికిత్స పొందుతున్న రోగులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. గోదావరి పరివాహక గ్రామాలలో గోదావరి పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు వర్షాకాలంలో మందులు, ఆహారం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల చికిత్సకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పంచాయితీ సెక్రటరీ లు గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను, వంగిన విద్యుత్ పోల్స్, అలాగే పడిపోయే దశలో ఉన్న చెట్లు గుర్తించి తొలగించాలని అన్నారు. వరదల ముంపుకు గురైన ప్రాంతాలలో అత్యవసర వైద్య సేవలు అందించాలని, నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి బ్లీచింగ్ చేయాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టలను పరిశీలించి వరదల సమయంలో తెగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వరదలు సమయంలో పశువుల కాపరులు, రైతులు చెరువులు కాలువలు దాటి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలని అన్నారు.గ్రామ, మండల, జిల్లా అధికారులు అత్యవసర సేవలకు గాను కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందకుండాప్రతి గ్రామ పంచాయతీలో ఫాగింగ్ మిషన్లు ఉండాలని ప్రతి రోజు గ్రామ పంచాయితీల్లో ఫాగింగ్ చేయించాలని అన్నారు. నీరు కలుషితం కాకుండా చూడాలని, మంచి నీటి పైపులను పరిశీలించి మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రతి చెరువు దగ్గర సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని, చెరువుల స్టోరేజ్ వివరాలను ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియపరచాలని, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. త్రాగునీరు కలుషితం కాకుండా పంచాయితీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయంతో పని చేసి నీరు కలుషితం కాకుండా ఫ్లోరో స్కోప్ ద్వారా మంచి నీటి పరీక్షలు నిర్వహించాలని అన్నారు.ప్రమాద కర రోడ్ల వివరాల నివేదిక అందించాలని అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పశు సంవర్ధక శాక ద్వారా వానాకాలంలో పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని వర్షాలు కురిసినప్పుడు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాలు కురిసే సమయానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించాలని, మత్స్య శాఖ ద్వారా జాలరులను , మత్య కారులను ప్రతి గ్రావాలలో అందుబాటులో ఉంచాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు వారితో సహాయ చర్యలు చేపట్టాలని, వారికి లైఫ్ జాకెట్లు, తెప్పలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన ఉన్న వంగి ఉన్న చెట్లు కొమ్మలను తొలగించాలని, ప్రతి రోజు ఫాగింగ్ చేయించాలని దోమలు లేకుండా, నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. విద్యుత్తు శాఖ అధికారులు వర్షాలకు, గాలులు సంభవించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థలో ఉన్న కరెంట్ పోల్సు , ట్రాన్స్ఫార్మలను గుర్తించాలని, చెట్ల కింద ఉన్న కరెంట్ వైర్లను గుర్తించాలని పంట పొలాలలో, రోడ్లపై కిందకి వేలాడే కరెంట్ వైర్లను గుర్తించి మరమ్మత్తులు చేయాలని, అతి పెద్ద వరదలు సంభవించి కరెంట్ పోతే తిరిగి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు అన్నీ శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓ కె సత్య పాల్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపిఓ లు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలభివృద్ధికి నిధులు కేటాయించాలి



స్టేషన్ ఘనపూర్, జూన్ 20,మేజర్ న్యూస్(సూర్య): ఎంపీ కడియం కావ్యను,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరినిబ్లాల్ కాంగ్రేస్ ఇంచార్జ్,మీదికొండ గ్రామ మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. ఎంపి నిధుల నుంచి,ఎమ్మెల్యే నిధుల నుంచి నిధులు విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలనిఎంపీని,ఎమ్మెల్యేను ఈ సందర్భంగా కోరడం జరిగిందని శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య, బూరు నరేందర్, చల్ల మహేందర్ రెడ్డి, భూక్య సుధాకర్,సూర్యనారాయణ,రమేష్, దశరథం,దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

గణపురం జూన్ 20 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు తప్పని సరిగా 0-19 సంవత్సరాల వయస్సు వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గణపురం మండలం చెల్పూర్ మండల పరిషత్ సెకండరీ, ప్రాథమిక పాఠశాలల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరు నెలలకు ఒక సారి నులిపురుగుల నిర్మూలనకు 0-19 వయసున్న పిల్లలకు మాత్రలు వేయు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం



ద్వా రా అల్బెండజోల్ మాత్రలను అంగన్వాడీ, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లోని విద్యార్థులకు మాత్రలు ఉచితంగా పంపిణీ చేసి నులిపురుగుల సంక్రమ ణను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల లోపు గల సుమారు 65 వేల మంది పిల్లలకు ఉచితంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నులిపురుగుల బారిన పడిన పిల్లలు రక్తహీనత, పోషకాహారలోపం, ఆకలి లేకపోవడం, బలహీనత. కడుపునొప్పి, వికారం, వాంతులు, అతిసారం, బరువు తగ్గడం లాంటి వివిధ రకాల సమస్యలతో బాధపడుతుంటారని తల్లి దండ్రులు తప్పనిసరిగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని తెలిపారు.నులిపురుగుల నివారణ వల్ల రక్త హీనత తగ్గి పోషణ మెరుగు పడుతుందని, మెరుగైన మానసిక, శారీరక అభివృద్ధి, చురుకుదనం వస్తుందని, తద్వారా బిడ్డలకు ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్ అందించేందుకు దోహదపడుతుందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీంల కింద ఆశ వర్కర్లు, ఏ.ఎన్.ఎం లు అంధుబాటులో ఉంచామని పిల్లలు భోజనం తిన్న అనంతరం ట్యాబ్లెట్లు వేయించాలని, ట్యాబ్లెట్లు వేయించిన తదుపరి పిల్లలను పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ ఒక్క రోజు కార్యక్రమంలో మిగిలిపోయిన పిల్లలకు ఈ నెల 27వ తేదీన మాపప్ డే నిర్వహించి మాత్రలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. భవిష్యత్ లో ఏమి కావాలనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదువుకుని కలెక్టర్ గా, ఇంజినీర్లుగా, వైద్యులుగా, సైం టిస్ట్ లుగా తదితర ఉద్యోగాలు సాధించి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఉప వైద్యాధికారి డా కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డా పవన్ కుమార్, ఎంపీడీవో భాస్కర్,ఎంపిపి కావటి రజిత రవీందర్, ఎంపిటిసి సుధర్మ మలహర్రావు, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మరెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు మరియు యూనిఫామ్‌లు అందచేసిన ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు



హసన్ పర్తి, జూన్ 20, మేజర్ న్యూస్ : హసన్ పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలను ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థినీలకు పుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. రెసిడెన్షియల్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయికి వెళుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ, పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడమే లక్ష్యంగా బోధన జరుగుతుందని తెలిపారు. ప్రతీ విద్యార్థి, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న విద్యను అభ్యసించి పై స్థాయికి వెళ్ళాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారు కూడా వారి పిల్లల చదువు విషయంలో భాగస్వాములు అవ్వాలని కోరారు.పాఠశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమాదేవి , ఉపాధ్యాయులు మరియు ఏపీపీ చైర్మన్ రజిత, స్థానిక డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ప్రజా ప్రతినిధులు డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ జొరిక పూలమ్మ, ఆనంద్, గొర్రె కిరణ్,గుడి చైర్మన్ వెంకట స్వామి డివిజన్ మరియు హసన్పర్తి మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, పాఠశాల విద్యార్థి విద్యార్థినీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్, అటవీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

## డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి



కాటారం, జూన్ 20, మేజర్ సూర్య న్యూస్: పోడు, అక్రమణల సమస్యను సమర్థవంతంగా పరిష్కరించడానికి పోలీస్, అటవీ శాఖలు సమన్వయతో పనిచేయాలని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం డీఎస్పీ కార్యాలయంలో అటవీ, పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీస్, అటవీ అధికారులు సబ్ డివిజన్ పరిధిలో అటవీ భూములను రక్షించాలని, కొత్తగా పోడు భూములను సాగు వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎస్సు అభినవ్, మహ ముత్తారం, మహాదేవపూర్, పలిమెల కొయ్యూరు ఎస్ఐలు , అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు

# చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో నట్టల నిర్మూలన కార్యక్రమం

పరకాల రూరల్ జూన్ 20 మేజర్ న్యూస్: నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నేషనల్ డి వార్మింగ్ డేసందర్భంగా బాలబాలికలకు నట్టల గోళీలు ఇవ్వడం జరిగింది.చిన్నపిల్లలు నట్టల వలన చాలా ఇబ్బందులకు గురి అవుతుంటారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక సంవత్సరం వయస్సు గల పిల్లల నుండి 19 సంవత్సరాల బాలబాలికలు అందరికీ మరియు అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులకు మరియు ప్రైవేటు పాఠశాల మరియు జూన్ జూనియర్ కాలేజ్ విద్యార్థులందరికీ ఉచితంగా నట్టల మాత్రలు ఆల్బెండజ్లోల్ 4 ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆర్.బి.ఎస్.కె మొబైల్ టీం వైద్య బృందం ద్వారా మండలంలో అందజేయుచున్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ చేతులను భోజనమునకు ముందు సబ్బుతో కడుక్కోవడం మరియు కాలకృత్యాలు తీర్చుకున్నప్పుడు చేతులను సరిగ్గా కడుక్కోవడం వలన మరియు కూరగాయలు పండ్లు తినేముందు నీటితో శుభ్రంగా కడిగిన తర్వాత ఉపయోగించడం వలన నట్టలను నివారించవచ్చును నట్టల వలన పిల్లలలో తరుచు కడుపు నొప్పి వికారము వాంతులు కావడం ఆకలి మందగించడం మరియు పెరుగుదల సరిగా లేకపోవడం రక్తహీనత మొదలగు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. గురువారం జరిగిన నట్టల నివారణ నిర్మూలన కార్యక్రమం సందర్భంగాచర్లపల్లి ప్రాథమిక ప్రాథమిక పాఠశాలలో ఆర్బీఎస్కే పరకాల టీం బి వైద్య బృందం మరియు



చర్లపల్లి ఆరోగ్య ఉపకేంద్రం వైద్య సిబ్బంది.డాక్టర్ రవీందర్ డాక్టర్ సంధ్యారాణి, బోస్ బాబు, రమేష్, కవిత, ఏఎన్ఎం రేణుక ,ఆశా వర్కర్లు రమాదేవి, రజిత, అంగన్వాడీ టీచర్ భీముడి లక్ష్మి మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, పరుశవేణి జ్యోతి, రమేష్ పాల్గొన్నారు.

# వివోఏ మల్లయ్యకు ఘన నివాళులు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఏపిఎం ముక్కెర ఈశ్వర్

చెన్నారావుపేట జూన్ 20 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఎల్లాయ గూడెం గ్రామంలో వివోఏగా పనిచేస్తున్న భాషబోయిన మల్లయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందడంతో ఆశాజ్యోతి మండల సమైక్య సిబ్బంది సంతాపం తెలియజేసి అతని అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు. ప్రాజెక్టు ప్రారంభం నుండి 15 సంవత్సరాలు గ్రామంలోని మహిళా సంఘాలకు తన సేవలను అందించడం జరిగిందన్నారు. దీనికి ముందు గ్రామ కారోబార్ గా కూడా విధులు నిర్వహించారని, విధులలో ఎటువంటి ఆటంకం లేకుండా సీనియర్ వివోఏ గా వయసులో పెద్దవాడిగా హుందాగా వ్యవహరించేవాడని ఏపిఎం ముక్కెర ఈశ్వర్ ఈ సందర్భంగా గుర్తు చేస్తూ సంతాపం తెలియజేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఏ రజిత, ఉమ, సీసీలు మహేందర్, యాకాంబరం, మంజుల, శ్రీలత, వివోఏలు శ్యామ్, బొల్ల ఐలయ్య, మహేందర్, రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంటి స్థల పోరాటానికి సీపీఐ అండ

## సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ రెడ్డి సాంబశివ, గ్యానం వాసు

వెంకటాపురం నూగూరు జూన్ 20 సూర్య మేజర్ న్యూస్: ఆదివాసీ గిరిజనులు నిలువ నీడకోసం(ఇంటి )స్థలం కోసం చేస్తున్న పోరాటానికి సీపీఐ(ఎం) పార్టీ అండగా ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ రెడ్డి సాంబశివ, గ్యానం వాసు అన్నారు.మండల పరిధిలోని బొదాపురం గ్రామము లో ఉన్న ప్రభుత్వ స్థలంలో సీపీఐ(ఎం)ఆలు భాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీలు ఇంటి స్థలాల కోసం పాకలు వేశారు.ఈ ప్రాంతాన్ని సీపీఐ(ఎం) !బృందం గురువారం పరిశీలించారు. పేదలన్యాయ పోరాటానికి పూర్తిస్థాయిలో అండగా ఉంటామని సీపీఐ(ఎం)నాయకులు అధివాడిలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ రెడ్డి సాంబశివ, గ్యానం వాసు మాట్లాడుతూ.ప్రభుత్వ స్థలంలో కొందరు అన్యాక్రాంతం చేయాలని ప్రయత్ని స్తున్నారని.ఈ





విషయాన్ని పలు మార్లు రెవెన్యూశాఖ అధికారులకు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశామన్నారు.అస్థలం ఇంటి స్థలం లేని ఆదివాసీల కు కేటాయించాలని వినతి పత్రంలో కోరినట్లు వివరించారు. కానీ ఈ స్థలాన్ని ఆదివాసీ పేదలకు కేటాయించక పొగ, ఒక రెవెన్యూశాఖ ఉద్యోగే ఆ స్థలం కబ్జా చేయాలని చూస్తుంటే అతనిపై చర్యలు తీసుకోకుండా అతనికే రెవెన్యూశాఖ అధికారులు సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. అందుకే నిలువ నీడ లేని ఆదివాసీలు ఈ ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం గుడిసెలు వేశారని వివరించారు.ఆదివాసీ ల గుడిసె పోరాటానికి సీపీఐ(ఎం)పార్టీ అండగా ఉంటుందని అధివాసీలకి హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, నాయకులు పాండా శ్రీను, కృష్ణ, తోటపల్లి రాము ఆదివాసీలు పాల్గొన్నారు.



## దశధిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న కుడా ఛైర్మన్ ఇనగాల




పరకాల రూరల్ జూన్ 20 మేజర్ న్యూస్: నడికుడ మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి భోగం కమల భర్త కీఐఐశేఐఐ భోగం వెంకట నర్సయ్య గ ఇటీవల మరణించారు. వారి స్వగ్రామమైన పరకాల మండలం లక్ష్మీపురం గ్రామం లో ఏర్పాటు చేసిన దశధిన ఖర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి పాల్గొని వెంకట నర్సయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, బ్లాక్ కమిటీల సభ్యులు మరియు ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచాలి

### ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు విష్ణుమూర్తి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి మెమోరాండం



పరకాల ,జూన్ 30, మేజర్ న్యూస్: 510 జీవో ద్వారా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయుసి అనుబంధ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల విష్ణుమూర్తి ఆధ్వర్యంలో గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి మెమోరాండం అందజేశారు. ఈ బత్తుల విష్ణుమూర్తి, రోజా మాట్లాడుతూ 510 జీవోలో 4000 కుటుంబాలకు అన్యాయం జరిగిందని వారు తెలిపారు. వెంటనే జీవోను సవరించి 4000 కుటుంబాలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతినెల 1వ తేదీన రెగ్యులర్ ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నారని అదేవిధంగా జాతీయ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ప్రతినెల ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ డాటా ఎంట్రీ ఆపరేటర్ చల్లా రోజా, స్టాఫ్ నర్స్ ప్రమీల, ల్యాబ్ టెక్నీషియన్లు సుమలత, ప్రశాంత్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలి

**మెడికల్ కాలేజీ గిరిజన భూ బాధితులకు న్యాయం చేయాలి**

**భూ కబ్జాలకు పాల్పడిన మాజీ ప్రజా ప్రతినిధులు వారి బినామీలపై అట్రాసిటీ మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**అవినీతి అక్రమాలకు పాల్పడుతు గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతున్న డీఈఓ రామారావును సస్పెండ్ చేయాలి**

మహబూబాబాద్, రూరల్, జూన్ 20,మేజర్ న్యూస్ (సూర్య): గురువారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ను కలిసి గ్రీవెన్స్ లో పాల్గొని మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి గిరిజనలో సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ అతి పెద్ద గిరిజన జిల్లా ఈ గిరిజన జిల్లాలో ఉన్న గిరిజనులు గత ప్రభుత్వ అవినీతి అక్రమాల పరిపాలన వలన గిరిజన ప్రజలు చాలా ఇబ్బందులకు గురై అనేక నష్టాల పాలైనారు మహబూబాద్ జిల్లాలో ఉన్న అధిక శాతం గిరిజనుల ప్రభుత్వ భూములను ప్రభుత్వ కార్యాలయాల పేరుతోనే మెడికల్ కాలేజ్ పేరుతో సర్వేనెంబర్ 551 లో సుమారు 70 ఎకరాల భూమిని మాజీ ప్రజా ప్రతినిధులు మరియు వారి బినామీల పేరుతో ఆక్రమించుకుని కబ్జా చేస్తున్నారు ఈ భూముల విషయంలో గిరిజన లంబాడి ప్రజలు హైకోర్టు చుట్టూ తిరుగుతూ ఉన్న కూడా వారికి న్యాయం జరగడం లేదు మహబూబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కనగల పెట్రోల్ బంక్ మరియు దాని పక్కనే గల ప్రభుత్వ స్థలం అయిన సర్వేనెంబర్ 551 గల భూమిని అక్రమంగా ఆక్రమించుకుని 429 వేరే సర్వే నెంబర్ తో గృహ నిర్మాణ అనుమతులు పొంది అక్రమ ఇండ్ల నిర్మాణం నిర్మించుకుని 80 లక్షల నుండి కోటి రూపాయలకు అమ్ముకొని కోట్ల రూపాయలు దండుకున్నారు ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ను మరియు జిల్లా సర్వే అధికారులను సర్వే చేయాలని పదుల సంఖ్యలో దరఖాస్తులు ఇచ్చినా కూడా ఇచ్చే కమీషన్లకు ఆశపడి సర్వే చేయడం లేదు మహబూబాబాద్ మున్సిపాలిటీ అనంతరం రెవిన్యూ శివాలలోగల సర్వే నెంబర్ 163 వాటి బై నెంబర్లలో స్మృతి వనం కోసం కేటాయించిన దాదాపు 40 ఎకరాల భూమిని గత ప్రతినిధులు మరియు వారి బినామీలు కబ్జా చేసుకున్నారు అదేవిధంగా నెల్లికుదురు మండలం నరసింహులగూడెం శివారులో గల భూమి సర్వే నెంబర్ 172 లో సుమారు 70 ఎకరాల భూమిని అక్రమంగా చేసుకున్నారు అదేవిధంగా గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల అండదండలతోటి భూ కబ్జాదారులు శనిగపురం రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 275,278,279 లలో భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన సుమారు 40 ఎకరాల వారసత్వ పట్టా భూములను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు నిర్మించుకుంటున్నారు ఈ విషయంపై స్థానిక రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు కానీ మునిసిపాలిటీ డిపార్ట్మెంట్ వారు కానీ ఏమాత్రం స్పందించడం లేదు భూ కబ్జాదారులు చేసుకుందాం భూములకు సంబంధించిన సర్వేనెంబర్ గల భూములు కోర్టు కేసులలో ఉండి కూడా వారికి గృహ నిర్మాణ అనుమతులు ఇస్తారు కానీ అదే సర్వే నెంబర్లలో భూక్య శ్రీను వారి కుటుంబ సభ్యులకు మాత్రం గృహ నిర్మాణ అనుమతులు రద్దు చేస్తారు భూ కబ్జా దారులకు ఒక న్యాయం భూక్య శ్రీను కుటుంబ సభ్యులకు ఒక న్యాయమా అని అన్నారు ఆ మున్సిపాలిటీ



రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కూడా బాధితులకు న్యాయం జరగడం లేదు అదేవిధంగా మహబూబాద్ గిరిజన జిల్లాలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ గిరిజన ఉద్యోగులకు పట్ల జాతి వివక్ష చూపుతూ వారిని వీధుల నుండి తొలగిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావును సస్పెండ్ చేసి తొలగించిన గిరిజన ఉద్యోగులను తిరిగి విధులలోకి తీసుకోవాలని కోరారు అదేవిధంగా మహబూబాద్ జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలతో చేతులు కలుపుకొని వారు పడేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి సృజన జిల్లాలో విద్యాభివృద్ధి చెందకుండా చేస్తున్నారు అదే విధంగా బయ్యారం మండలం గండంపల్లి లో అక్షర పబ్లిక్ స్కూల్లో ఎటువంటి అనుభవం విద్యార్హత లేని ఉపాధ్యాయులతో పాఠశాలలను నడిపిస్తున్న సరైన తరగతి గదులు లేని పాఠశాలను నడిపిస్తూ ఎటువంటి పర్మిట్ లేని స్కూల్ బస్సులు వాహనాలు నడిపిస్తూ వేరే జిల్లా శ్రీ చైతన్య సూర్యాపేట కు చెందిన స్కూల్ బస్సులను అక్షర పబ్లిక్ స్కూల్ యాజమాన్యం నడిపిస్తున్నారు అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలో వండర్ కిడ్స్ తో పాటు అనేక అనుమతి లేని పాఠశాలలను గత ఐదు సంవత్సరాల నుండి నడిపిస్తున్న కూడా వారిచ్చే మామూళ్లకు ఆశపడి పర్యవేక్షణ చేయడం లేదు అని అన్నారు డీఈఓ ను సస్పెండ్ చేస్తూ గిరిజన భూములను కబ్జా చేస్తున్న మాజీ ప్రజాప్రజనులపై మరియు వారి బినామీలపై భూ ఆక్రమణదారులపై అట్రాసిటీ క్రిమినల్ కేసులు నమోదు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బానోత్ అనసూర్య, రాధా, పద్మ, మంగ భూక్య శీను కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో పాడి గేదె మృతి



హనుమకొండ, జూన్ 20 (మేజర్ న్యూస్): హసన్ పర్తి మండలం మల్లారెడ్డి పల్లె గ్రామంలోని ఇజిగిరి రవీందర్ కు చెందిన గేదె కరెంటు షాక్ తో మృతి చెందినది. మూడు రోజుల క్రితం రవీందర్ కు చెందిన గేదె కనిపించక పోవడంతో తీవ్ర ఆందోళనకు గురై అంతటా వెతకగా ఎక్కడ కనిపించక పోగా రెండు రోజులు అనంతరం బుధవారం సాయంకాలం వాగులో మోటర్ కరెంట్ షాక్ తో మృతి చెందిన సమాచారం అందుకొని దుఃఖంలో మునిగిపోయాడు. తన జీవనోపాధి అయిన పాడి గేదే సుమారు లక్ష రూపాయల విలువ చేస్తుందని దాని పాల మీద తన జీవనోపాధి ఆధారపడి ఉందని, ప్రభుత్వం సహకరించాలని ఆయన వేడుకుంటున్నాడు.



## దర్గా సేవా సన్నిధి ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ

హనుమకొండ, మేజర్ న్యూస్ (జూన్ 20): దర్గా కాజీపేట గ్రామానికి చెందిన సేవా సన్నిధి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దర్గా కాజిపేట్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం తెలుగు ఉర్దూ, మీడియం లో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. చిన్ననాటి స్నేహితులు వాట్సప్ గ్రూపుగా ఏర్పడి ప్రతినెల కొంత డబ్బును పోగు చేసి అలా వచ్చిన సొమ్ముతో సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆరు నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా మూడు పుస్తకాలను అందిస్తుంది కానీ ప్రాథమిక పాఠశాలలో చదివే ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు ఇవ్వడం లేదు. ఇది గమనించి సంస్థ ప్రతినిధులు వారు నెలనెల పోగు చేసుకున్న సొమ్ముతో 130 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు అందించారు. గ్రూప్ ముఖ్య అడ్మిన్ రాజన్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిరిమల రాధాకృష్ణ కందగట్ల సత్యనారాయణ, చందు, రవి ప్రసాద్ , అడ్డగట్ల విజయ్,రామచంద్రం మురళీకృష్ణ, ఎస్ శ్రీనాథ్, బి రమేష్, ఎం శ్రీనివాసరావు, బిక్షపతి, రవీందర్, పోరండ్ల నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాధాకృష్ణ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు రాకూడదని ప్రతిభ ఉంటే చదువుతూ పేదరికం జయించవచ్చు అని చెప్పారు. పేదవి విద్యార్థులకు సహాయం చేయడానికి ఎప్పుడూ తమ సంస్థ ముందుంటుందని సత్యనారాయణ అన్నారు. పేద విద్యార్థుల చదువుకు తమవంతుగా ప్రతి ఒక్కరు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని రామచంద్రం అన్నారు